CAREERS360



# AP SSC Telugu

## Model Question Paper 2023

This Model Question Paper contains 7 pages. **01T & 02T**

# TELUGU, Paper - I & II

**(First Language)**

**సమయం : 3 గం॥ 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

**సూచనలు :**

1) ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2) ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥ లు సమయం ఉంటుంది.
3) ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4) సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

---

## విభాగము - I (32 మా॥)

**అవగాహన – ప్రతిస్పందన (32 మార్కులు)**

**1) కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 8 = 8**

''ఆ-యేమీ? యొక రాణివాసమును బుణ్యా వాసమున్ దెచ్చినా
వా? యే హైందవుఁడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే?
మా యాజ్ఞన్ గమనింపవో? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయు స్సూత్రము లీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్య మోర్వన్ జుమీ''.

**(లేదా)**

సురుచిర తారకా కుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
స్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతి కోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యననొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమ దిక్తటంబునన్.

CAREERS360

2) కింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. $1 \times 8 = 8$

వేదపురాణ శాస్త్ర ..........................................................................

..........................................................................

..........................................................................

.......................................................... ఘల్లు ఘల్లనన్.

**(లేదా)**

నీరము తప్తలోహమున ..........................................................

..........................................................................

..........................................................................

.................................................. నుత్తము గొల్చువారికిన్.

3) రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి. 8

అ) ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయాడు.

ఆ) బ్రహ్మ ఆదేశానుసారం రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు వాల్మీకి మహర్షి.

ఇ) తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకొన్నాడు రాముడు.

ఈ) రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

CAREERS360

4) కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8

''దేశభాషలందు తెలుగు లెస్స' అని కీర్తించిన ప్రభువు శ్రీకృష్ణ దేవరాయలు. ఈయన కొలువులో 'అష్టదిగ్గజము'లుగా పేరు పొందిన ఎనిమిది మంది కవులు ఉండేవారు. వారిలో 'ఆంధ్రకవితా పితామహుడు' అనే బిరుదుపొందినకవి అల్లసానిపెద్దన. ''వికటకవి''గా ఖ్యాతి గాంచిన వారు తెనాలి రామకృష్ణుడు. శ్రీకృష్ణదేవరాయలు రాజు గానే గాక, కవిగా కూడా ప్రసిద్ధుడు. ఈయన 'ఆముక్త మాల్యద' అనే ప్రబంధాన్ని రాశారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగుభాష సాహితీ పరిమళాలను విరజిమ్మి సుసంపన్నమైనదిగా రూపొందింది.

<u>ప్రశ్నలు :</u>

అ) శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాష గొప్పతనాన్ని గురించి ఏమని కీర్తించారు?

ఆ) శ్రీకృష్ణదేవరాయల కొలువులో ఎంతమంది కవులుండేవారు?

ఇ) 'వికటకవి'గా ఖ్యాతి పొందిన వారెవరు?

ఈ) గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## విభాగము – II (36 మా॥)

### వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. $3 \times 4 = 12$

5) 'మాణిక్యవీణ' పాఠ్యభాగకవి 'విద్వాన్ విశ్వం' గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

6) 'పీఠిక' ప్రక్రియను వివరించండి.

7) 'కైక' పాత్రస్వభావం వివరించండి.

CAREERS360

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. **3 × 8 = 24**

8) ''పల్లెటూళ్ళు ప్రశాంతజీవితసౌఖ్యానికి పుట్టిళ్ళు'' – దీనిని సమర్థిస్తూ సమాధానం రాయండి.

**(లేదా)**

''గోరంతదీపాలు'' కథానికలోని వృద్ధునికి, ప్రయోజకుడైన యువకునికి మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని సొంతమాటల్లో వివరించండి.

9) శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణ మేమిటి?

**(లేదా)**

వాలి సుగ్రీవుల నడుమ విరోధం ఏర్పడటానికి గల కారణాలను వివరించండి.

10) ''సముద్రలంఘనం'' పాఠంలో ''హనుమంతుడు'' చూపిన శక్తియుక్తులను పొగుడుతూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

మహిళలలో పై దాడులను ఖండిస్తూ కరపత్రం తయారు చేయండి.

## విభాగము – III (32 మా॥)

**భాషాంశాలు (32 మార్కులు)**

11) ''శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది'' – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి. **2**

12) కింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏ పద్యపాదమో రాయండి. **2**

చిక్కని పాలపై మిసిమిఁజెందిన మీఁగడ పంచదారతో

CAREERS360

**కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి.** $4 \times 2 = 8$

13) అ) వ్యాసునికి కాశీపట్టణము పై <u>ఆగ్రహం</u> కలిగింది. (గీతగీసిన పదానికి అర్థం రాయండి.)

ఆ) రాజు ప్రకృతి అందాలను <u>తదేకంగా</u> చూస్తూ నిలబడ్డాడు.
(గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)

అ) సందేహంగా ఆ) అదేపనిగా
ఇ) కోపంగా ఈ) శాంతంగా

2

14) అ) మన ఆంధ్రప్రదేశ్ <u>కీర్తి</u> పతాకం విను వీధులలో రెపరెపలాడాలి.
(గీతగీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.)

ఆ) <u>కౌముది</u> మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.
(గీతగీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి.)

అ) వెన్నెల–చంద్రిక ఆ) చీకటి- తమము
ఇ) ఆకాశం–నభం ఈ) నక్షత్రం–తార

2

15) అ) విద్యార్థులు <u>దోసము</u>లు లేకుండా రాయడానికి కృషిచేయాలి.
(గీతగీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.)

ఆ) <u>చట్టము</u> దృష్టిలో అందరూ సమానులే! (గీతగీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి.)

అ) చుట్టము ఆ) శాస్త్రము
ఇ) శాసనం ఈ) న్యాయము

2

16) అ) ఎదుటి వారికి చేసిన <u>పుణ్యం</u> ఊరకేపోదు. (గీతగీసిన పదానికి వికృతి పదం రాయండి.)

ఆ) మనిషికి <u>గుణము</u> ప్రధానం. (గీతగీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి.)

అ) గణము ఆ) గనము
ఇ) గానము ఈ) గొనము

2



Turn Over

CAREERS360

**కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి.** **6 × 1 = 6**

17) పల్లెటూరు దేశాభివృద్ధికి మూలం. (గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.) 1

18) మేము + అంతా. ఈ సంధి పదాలను కలిపి రాయండి. 1

19) ''ఓ మునీశ్వర! ఇటు రమ్ము'' అని పార్వతీదేవి వ్యాసుణ్ణి పిలిచింది.

(గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించి విడిగా రాయండి.) 1

అ) సవర్ణ దీర్ఘ సంధి ఆ) గుణ సంధి

ఇ) వృద్ధి సంధి ఈ) ఉత్వ సంధి

20) చూడాకర్ణుడు చంపకవతి పట్టణం లో నివసించేవాడు.

(గీతగీసిన సమాస పదానికి విగ్రహ వాక్యం రాయండి.) 1

21) నేటి సమాజంలో స్త్రీ పురుషులు సమానమే.

(గీతగీసిన పదం ఏ సమాసమో రాయండి.) 1

22) కింది పదాలలో షష్ఠీతత్పురుష సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1

అ) అసాధారణం ఆ) సూర్యచంద్రులు

ఇ) మానవ చరిత్ర ఈ) గంగానది

**కింది జాతీయాలకు సూచించిన విధముగా జవాబులు రాయండి.** **3 × 2 = 6**

23) పెద్దల ఆశీస్సులే మనకు శ్రీరామరక్ష.

(ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి.) 2

24) 'కనువిప్పు' ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. 2

25) 'నీరుగారి పోవుట' అనే జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2

**కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి.** **8 × 1 = 8**

26) ''ఆ పరివ్రాజకుడు సెప్పగావిని మిక్కిలి ఖిన్నుడనయితిని'' ఈ వాక్యానికి సరియైన ఆధునికభాషా పరివర్తనమును గుర్తించి విడిగా రాయండి. 1

అ) ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను. ఆ) ఆ యతి చెప్పగా విని బాధపడితిని.

ఇ) ఆ ముని సెప్పగా విని కలత చెందితిని. ఈ) ఆ యతీశ్వరుడు చెప్పింది వింటిని.

27) విద్యార్థులు తరగతిలో అల్లరి చేస్తున్నారు. (ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.) 1

28) కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి. 1

అ) తింటూ ఆ) తినక

ఇ) తింటే ఈ) తిని

29) చిన్నయసూరి బాలవ్యాకరణం రచించాడు. (ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.) 1

30) 'రవి భారతాన్ని చదివాడు'. (ఈ వాక్యం కర్మణి వాక్యంగా మార్చినప్పుడు ఇలా ఉంటుంది.)

రవి చేత భారతం ................................ (ఖాళీ పూరించి వాక్యం విడిగా రాయండి.) 1

31) ''దయచేసి నన్ను కాపాడు.'' (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.) 1

32) ''నేను తప్పక వస్తాను''. (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.) 1

33) ''మీరు లోపలికి రావచ్చు''. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.) 1

అ) విధ్యర్థకం ఆ) నిషేధార్థకం

ఇ) అనుమత్యర్థకం ఈ) అప్యర్థకం

CAREERS360

CAREERS360

# BLUE PRINT FOR MODEL PAPER

**Subject :** TELUGU (Paper - I & II) **Max. Marks:** 100 **Time :** 3 hrs.15min
(First Language)

### I . విద్యా ప్రమాణాలు - భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | విద్యా ప్రమాణాలు | పేపర్ - I | పేపర్ - II | మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 16 | 16 | 32 | 32% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 16 | 20 | 36 | 36% |
| 3. | భాషాంశాలు | 18 | 14 | 32 | 32% |
| | **మొత్తం** | **50** | **50** | **100** | **100%** |

### II . పాఠ్యభారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | పాఠ్యాంశాలు / విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 20 | 20% |
| 2. | గద్యం (అపరిచిత గద్యం తో కలిపి) | 20 | 20% |
| 3. | ఉపవాచకం | 20 | 20% |
| 4. | పద్యం / గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | 08 | 8% |
| 5. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

### III . ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 7 | 8 | 56 | 56% |
| 2. | లఘు ప్రశ్నలు | 3 | 4 | 12 | 12% |
| 3. | అతిలఘు ప్రశ్నలు | 9 | 2 | 18 | 18% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 14 | 1 | 14 | 14% |
| | **మొత్తం** | **33** | | **100** | **100%** |

CAREERS360

## IV . 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం)

| క్రమసంఖ్య | పాఠ్యాంశాలు | అవగాహన-ప్రతిస్పందన 32 మార్కులు | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత 36 మార్కులు | | | భాషాంశాలు 32 మార్కులు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | లఘు | అతిలఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య |
| 1. | పద్యం | $(8)^{2}$ | | | | $(4)^{1}$ | | | | | $(8)^{2}$ | $(4)^{1}$ | | |
| 2. | గద్యం | $(8)^{1}$ | | | $(8)^{1}$ | $(4)^{1}$ | | | | | $(8)^{2}$ | $(4)^{1}$ | | |
| 3. | ఉపవాచకం | $(8)^{1}$ | | | $(8)^{1}$ | $(4)^{1}$ | | | | | $(8)^{2}$ | $(4)^{1}$ | | |
| 4. | పద్యం/గద్యంనుండి సృజనాత్మక ప్రశ్న | | | | $(8)^{1}$ | | | | | | $(8)^{1}$ | | | |
| 5. | భాషాంశాలు | | | | | | | | $(2)^{9}$ | $(1)^{14}$ | | | $(2)^{9}$ | $(1)^{14}$ |
| | | **32** | | | **24** | **12** | | | **18** | **14** | **56** | **12** | **18** | **14** |

★ బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తుంది.

CAREERS360

## V . ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

| క్రమసంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| I | అవగాహన – ప్రతిస్పందన | 1. | ప్రతిపదార్థం | 8 | వ్యాసరూప | ముఖ్యమైన కంఠస్థ పద్యాలు |
| | | 2. | పద్యపూరణ చేసి భావం రాయటం. | 8 | వ్యాసరూప | ముఖ్యమైన కంఠస్థ పద్యాలు |
| | | 3. | సంఘటనక్రమం | 8 | వ్యాసరూప | బాల అయోధ్యకాండలలో ఒకదానినుండి ఇవ్వాలి |
| | | 4. | అపరిచితగద్యం | 8 | వ్యాసరూప | ఏదేని అపరిచిత గద్యం/వ్యవహార రూపం ఇవ్వాలి. |
| | | | | 32 మార్కులు | | |
| II | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 5. | కవిపరిచయం | 4 | లఘుప్రశ్న | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 6. | ప్రక్రియ లేదా నేపథ్యం | 4 | లఘుప్రశ్న | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 7. | పాత్రస్వభావం | 4 | లఘుప్రశ్న | ఉపవాచకం లోని పాత్ర స్వభావం ఇవ్వాలి. |
| | | 8. | విషయాత్మకం | 8 | వ్యాసప్రశ్న | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 9. | విషయాత్మకం | 8 | వ్యాసప్రశ్న | ఉపవాచకం లోని ప్రశ్న ఇవ్వాలి (సంఘటన క్రమం ఇచ్చిన కాండ నుండి ఇవ్వరాదు) |
| | | 10. | సృజనాత్మకం | 8 | వ్యాసప్రశ్న | పద్య, గద్య భాగాలలోనివి. (లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రశ్నావళి మొదలగునవి) |
| | | | | 36 మార్కులు | | |

CAREERS360

| క్రమసంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| III | భాషాంశాలు | 11. | అలంకారం గుర్తించడం | 2 | అతిలఘు | 11 పాఠాలలోని ముఖ్య అలంకారాలు |
| | | 12. | పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి, పద్యంపేరు రాయటం | 2 | అతిలఘు | ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం. |
| | | 13 నుండి 16 వరకు | అర్థం, పర్యాయ పదాలు, ప్రకృతి వికృతులు | 4(4×2) | అతిలఘు | పాఠ్యాంశం నుండి, పాఠం చివర, పాఠ్య పుస్తకం చివర ఉన్న అంశాల నుండి ఇవ్వాలి. |
| | | 17 నుండి 22 వరకు | సంధులు, సమాసాలు | 6(6×1) | లక్ష్యాత్మక | పాఠంనుండి, పాఠం చివర ఉన్న అంశాల నుండి ఇవ్వాలి. |
| | | 23 | జాతీయం గుర్తించుట | 2 | అతిలఘు | పాఠాలలోనివి, ఉపవాచకంలోనివి ఇవ్వాలి. |
| | | 24 | వాక్యప్రయోగం | 2 | అతిలఘు | |
| | | 25 | జాతీయానికి అర్థం రాయుట | 2 | అతిలఘు | |
| | | 26 నుండి 33 వరకు | ఆధునిక వచనంలోకి మార్చుట, వ్యతిరేకార్థకవాక్యం, వ్యతిరేకక్రియ, కర్తరి, కర్మణి వాక్యాలు, వాక్యాలు- భేదాలు | 8(8×1) | లక్ష్యాత్మక | పాఠ్యపుస్తక అభ్యాసాలను ఆధారం చేసుకొని ఇవ్వాలి.<br>ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక, సామర్థ్యార్థక, ప్రార్థనార్థక, సందేహార్థక, అనుమత్యర్థకం మొదలగునవి. |
| | | | | **32 మార్కులు** | | |

CAREERS360